బలగం BALAGAM TV
BALAGAM TV DIGITAL NEWS PAPER | balagamtv100@gmail.com
హైదరాబాద్ గురువారం 29 జనవరి 2026 | www.balagamtv.com | పేజీలు 4

## తెలంగాణ రైజింగ్‌కు సహకరించండి

- ప్రొఫెసర్ డస్టిన్ టింగ్లేతో సీఎం రేవంత్ రెడ్డి

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

తెలంగాణ రైజింగ్ విజన్‌కు సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి హార్వర్డ్ యూనివర్సిటీలోని కెన్నెడీ స్కూల్ సహకారాన్ని కోరారు. హార్వర్డ్ విశ్వవిద్యాలయంలోని కెన్నెడీ స్కూల్‌లో తరగతులకు ముఖ్యమంత్రి హాజరవుతున్న సంగతి తెలిసిందే. తరగతుల విరామ సమయంలో రేవంత్ రెడ్డి హార్వర్డ్ ఎక్స్ వైస్-ప్రొవోస్ట్, హెడ్ ప్రొఫెసర్ డస్టిన్ టింగ్లే, హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ డీన్ ప్రొఫెసర్ జెరెమీ వైన్‌స్టీన్‌లను కలిశారు. వారికి తెలంగాణ రైజింగ్ విజన్ పై ప్రజంటేషన్ ఇచ్చారు. దాన్ని సాధించేందుకు కెన్నెడీ స్కూల్ సహకరించాలని కోరారు. అందుకు వారు సానుకూలంగా స్పందించినట్టు సీఎంఓ కార్యాలయం బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఆ సందర్భంగా ముఖ్యమంత్రి వారితో నాణ్యమైన విద్యాభివృద్ధి, ఆధునిక నైపుణ్యాల అభివృద్ధి, మానవ వనరుల అభివృద్ధితో ఆర్థిక వృద్ధిపై పడే ప్రభావాలపై చర్చించారు.

# ఘనంగా మహాజాతర ప్రారంభం



- కొలువు తీరిన సారలమ్మ
- గద్దెలకు చేరిన పగిడిద్దరాజు, గోవిందరాజు
- నాలుగు రోజుల మహాజాతరకు శ్రీకారం
- పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు
- నేడు గద్దెలపైకి రానున్న సమ్మక్క

**బలగం టీవి, ములుగు**

మేడారంలో భక్తుల సందడి, భక్తి పారవశ్యం మధ్య మహాజాతరకు ఘనంగా ప్రారంభమైంది. మేడారం గిరిజన దేవాలయానికి సుమారు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న కన్నపెల్లి గ్రామం నుంచి గిరిజన దేవత సారలమ్మను మేడారం సమ్మక్క--సారలమ్మ వనదేవతల ఆలయంలోని పవిత్ర గద్దెకు బుధవారం తీసుకువచ్చారు. సారలమ్మ రాకతో నాలుగు రోజుల ద్వైవార్షిక మహాజాతర అధికారికంగా ప్రారంభమైంది. ఇక గురువారం సాయంత్రం సమ్మక్క రాక కోసం భక్తులు పెద్దఎత్తున తరలివస్తున్నారు.

గిరిజన వనదేవతలు సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు గద్దెలపైకి చేరుకోవడంతో జాతరలో తొలి ఘట్టం విజయవంతంగా పూర్తయింది. కుంకుమ భరిణ రూపంలో సారలమ్మ గద్దెపైకి చేరుకోవడం భక్తుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది.

గిరిజన పూజారుల డప్పుల మోగింపు, మంత్రోచ్చారణల మధ్య దేవతా ప్రతిష్ఠ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవతలు పగిడిద్దరాజు, గోవిందరాజులను ఇప్పటికే వారి వారి పవిత్ర గద్దెలపై సంప్రదాయబద్ధంగా ప్రతిష్ఠించారు. గోవిందరాజును కొండై గ్రామం నుంచి, పగిడిద్దరాజును మహబూబాబాద్ జిల్లా పొనుగొండ గ్రామం నుంచి తీసుకువచ్చినట్లు అధికారులు తెలిపారు. సారలమ్మ రాకతో మేడారం జాతర ప్రాంగణం భక్తులతో కిటకిటలాడుతోంది. దేశం నలుమూలల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారి దర్శనం కోసం బారులు తీరారు. భక్తులు జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించి అనంతరం గద్దెల వద్దకు చేరుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. అమ్మవార్లకు నిలువెత్తు బంగారం సమర్పిస్తున్నారు. ఈ నెల 31వ తేదీ వరకు మేడారం మహాజాతర కొనసాగనుందని అధికారులు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు.

**కొలువుతీరిన సారలమ్మ**

కన్నెపల్లిలోని సారలమ్మ గుడి వద్ద ఆదివాసీ యువత లు నీటితో కడిగి ముగ్గులు వేసి ప్రత్యేక పూజలు జరిపారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర, ఐటిడిఏ పీవో చిత్రా మిశ్రా, అధికారులు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ప్రధాన పూజారి కాక సారయ్య సారలమ్మను తీసుకొని వస్తుండగా భక్తులు నినాదాలు చేస్తూ.. పొర్లు దండాలు చేస్తూ స్వాగతం పలికారు. సారలమ్మను తీసు కొస్తున్న వడ్డె కాక సారయ్య గద్దెలకు చేరుకోవడానికి పోలీసు అధికారులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ములుగు డీఎస్పీ రవీందర్ నాయకత్వంలో రోప్ పార్టీని ఏర్పాటు చేసి వడ్డెలు సురక్షితం గా గద్దెల వద్దకు రావడానికి కీలకంగా మారారు. ఆదివాసీ సంఘాల వాలంటీర్లు, తుడుందెబ్బ కార్యకర్తలు వడ్డెలకు రక్షణ కవచంగా నిలిచి కన్నెపల్లి నుంచి 3 కిలోమీటర్ల దూ రంలోని మేడారం గద్దెల వరకు ముందుకు సాగారు. ప్రధాన పూజారి కాక సారయ్య, ఇతర పూజారులు సారలమ్మను గద్దెపైకి ప్రతిష్ఠించిన అనంతరం మంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర, అధికారులు పూజలు నిర్వహించారు.

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం పూనుగొండ్ల నుంచి పెనక వంశీయులు సమ్మక్క భర్త పగిడిద్దరాజును గద్దెపై ప్రతిష్ఠించారు. మంగళవారమే పూనుగొండ్ల నుంచి పెనక వంశీ యులు పగిడె రూపంలో వున్న పగిడిద్దరాజును తీసుకొని కాలిన డకన బయలుదేరి రాత్రి గోవిందరావుపేట మండలంలోని లక్ష్మీపు రంలో బస చేశారు. బుధవారం మళ్లీ కాలినడకన బయలుదేరి సాయంత్రానికి మేడారం గద్దెలకు చేరుకొని పడిగె రూపంలో వున్న పగిడిద్దరాజును ప్రతిష్ఠింపజేశారు. మిగితా 2వ పేజీలో



# అజిత్ పవార్ దుర్మరణం

- బారామతిలో కూలిన ప్రయివేట్ జెట్.
- మరో నలుగురు మృతి
- పధాని సహా పలువురు సంతాపం
- నేడు అంత్యక్రియలు
- విచారణ జరుపుతున్న ఏఏఐబీ, డీజీసీఏ

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

మహారాష్ట్ర డిప్యూటీ సీఎం, ఎన్సీపీ అధినేత అజిత్ పవార్ (66) దుర్మరణం చెందారు. బుధవారం ఉదయం ఆయన ప్రయాణిస్తున్న విమానం పుణె జిల్లాలోని బారామతిలో కుప్పకూలింది. ఆయనతో పాటు విమానంలో ప్రయాణించిన మరో నలుగురు వ్యక్తులు కూడా చనిపోయారు. పవార్‌తో పాటు ముంబై వ్యక్తిగత భద్రతాధికారి (పీఎస్వో) వదీప్ జావద్, విమానాన్ని నడుపుతున్న కెప్టెన్ సుమిత్ కపూర్, కెప్టెన్ శాంభవి పాఠక్, ఫ్లైట్ అటెండెంట్ పింకీ మాలి మృత్యువాతపడ్డారు. జిల్లా పరిషత్ ఎన్నికల ప్రచారం కోసం ముంబై నుంచి బారామతి వెళ్తుండగా ఉదయం 8.45 గంటల ప్రాంతంలో ఎయిర్‌పోర్టు రన్‌వేకు సమీపంలో ఈ విమానం కుప్పకూలింది. దట్టంగా మంచు కమ్ముకోవ డంతో రన్‌వే సమీపంలో వెలుతురు తక్కువగా ఉన్నదని పైలట్ తొలుత సమాచారం ఇచ్చాడు. బారామతి విమానాశ్రయంలో విమానాన్ని దింపేందుకు పైలట్ ప్రయత్నించగా అది కూలిపోయి మంటల్లో చిక్కుకుంది. ప్రమాద తీవ్రతకు విమానం రెండు ముక్కలై మంటలు చెలరేగాయి. ఘటనాస్థలిలోనే విమానంలోని వాళ్లందరూ చనిపోయారని ప్రత్యక్షసాక్షులు పేర్కొన్నారు. కాగా ప్రమాద వార్త తెలియగానే ఎన్సీపీ (శరద్ పవార్) ఎంపీ సుప్రియా సూలే, అజిత్ సతీమణి సునేత్ర, కుమారుడు పార్థ్ భౌతికకాయాన్ని తరలించిన ఆస్పత్రికి వెళ్లారు.

**ధ్రువీకరించిన డీసీజీఏ**

మరోవైపు బారామతి విమాన ప్రమాదాన్ని పౌర విమానయాన డైరెక్టరేట్ జనరల్ (డీజీసీఏ) ధ్రువీకరించింది. విమానం ప్రమాదంలో ఎవరూ ప్రాణాలతో బయటపడలేదని పేర్కొంది. అయితే బుధవారం ఉదయం 8:45 గంటలకు బారామతిలోని రన్‌వే థ్రెషోల్డ్ వద్ద క్రాష్ ల్యాండింగ్ జరిగిందని వెల్లడించింది. ఈ ప్రమాదంలో అజిత్ పవార్‌తో సహా ఐదుగురు మృతి చెందినట్లు తెలిపింది. ఘటనాస్థలి నుంచి ఇప్పటికే మూడు మృతదేహాలను వెలికితీసినట్లు పుణె ఎస్పీ సందీప్ సింగ్ గిల్ తెలిపారు. వాటిని గుర్తించేందుకు ఆస్పత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.

**నేడు అంత్యక్రియలు**

విమాన ప్రమాదంలో అజిత్ పవార్ చనిపోయిన విషయాన్ని పౌర విమానయాన మిగితా 4వ పేజీలో

## మున్సిపల్ ఎన్నికలకు నామినేషన్ల వెల్లువ

### తొలి రోజే 902 నామినేషన్లు దాఖలు



- కాంగ్రెస్ 382, బీఆర్ఎస్ 258
- రేపు నామినేషన్లకు చివరి రోజు

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

తెలంగాణలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. రాష్ట్రవ్యాప్తంగా 123 పట్టణ స్థానిక సంస్థల పరిధిలోని 2,996 వార్డులకు బుధవారం (జనవరి 28, 2026) ఒక్కరోజులోనే 890 మంది అభ్యర్థులు మొత్తం 902 నామినేషన్లు దాఖలు చేశారు.

**7 మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు ఎన్నికలు**

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం మంగళవారం ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ షెడ్యూల్ ప్రకారం 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. పోలింగ్ ఫిబ్రవరి 11న జరగనుంది.

**అత్యధికంగా కాంగ్రెస్ తరపున నామినేషన్లు**

దాఖలైన మొత్తం 902 నామినేషన్లలో అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ తరఫున 382 నామినేషన్లు వచ్చాయి. ఆ తర్వాత భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నుంచి 258, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నుంచి 169 నామినేషన్లు దాఖలయ్యాయి. మిగిలిన నామినేషన్లు ఇతర పార్టీల అభ్యర్థులు, స్వతంత్రులవి కావడం గమనార్హం.

బుధవారం నామినేషన్ల దాఖలుకు తొలి రోజు కాగా, జనవరి 30 (శుక్రవారం) చివరి తేదీగా ఎన్నికల సంఘం ప్రకటించింది. ఫిబ్రవరి 3 (మంగళవారం) నాటికి నామినేషన్ల ఉపసంహరణకు గడువు ముగుస్తుంది. అదే రోజు తుది అభ్యర్థుల జాబితాను ప్రకటించనున్నారు.

**ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు**

ఫిబ్రవరి 11న పోలింగ్ అనంతరం, ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

## వైభవంగా మేడారం.. సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు..

వివరాలు 2వ పేజీలో

## ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు స్పీకర్ నోటీసులు

- రేపు విచారణకు హాజరుకావాలని ఆదేశం
- దానం నాగందర్‌పై అనర్హత పిటిషన్ దాఖలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**బలగం టీవీ, హైదరాబాద్:**



తెలంగాణ రాజకీయాల్లో పార్టీ ఫిరాయింపుల అంశం మరోసారి తీవ్ర చర్చకు దారితీసింది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తాజా నోటీసులు జారీ చేశారు. ఈ నెల 30వ తేదీన (శుక్రవారం) ఉదయం స్పీకర్ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని ఆయనను ఆదేశించారు.

## నేను ఇప్పటికీ బీఆర్ఎస్‌లోనే ఉన్నా

- ఎమ్మెల్యే దానం నాగేందర్

వివరాలు 2వ పేజీలో


## కార్పొరేషన్ల ఎన్నికల వ్యయం రూ.1.5లక్షలు

మున్సిపాల్టీల్లో రూ.లక్ష : ఎన్నికల సంఘం వెల్లడి వివరాలు 2వ పేజీలో

## రైతులకు క్రాప్ హాలిడే.. బీరు కంపెనీలకు నీటి సరఫరా

- ఇది రైతు ప్రభుత్వమా.. మద్యం తయారుదారుల ప్రభుత్వమా?
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు

**బలగం టీవీ, హైదరాబాద్:**



రాష్ట్రంలో మరో భారీ స్కాం బయటపడిందని, ముఖ్యంగా అబ్కారీ శాఖలో తీవ్రమైన అవినీతి జరుగుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు ఆరోపించారు. రైతులకు నీరు ఇవ్వకుండా క్రాప్ హాలిడే ప్రకటించి, బీరు కంపెనీలకు మాత్రం ఎలాంటి ఆటంకం లేకుండా నీటి సరఫరా కొనసాగించడం దారుణమని మండిపడ్డారు. ఇది రైతు ప్రభుత్వమా.. మద్యం తయారుదారుల ప్రభుత్వమా అని ప్రశ్నించారు.

**అబ్కారీ శాఖలో భారీ అవినీతి**

చిట్‌చాట్‌లో మాట్లాడిన హరీశ్ రావు, రాష్ట్రంలో మైక్రో బ్రూవరీల కోసం 110 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వాటిలో కేవలం 25కు మాత్రమే అనుమతులు ఇవ్వాలని నిర్ణయించుకున్నారని చెప్పారు. ఈ 25లో 4ను మంత్రి కోటాగా, 21ను ముఖ్య నేత కోటాగా ఫైనల్ చేశారని ఆరోపించారు. ప్రతి బ్రూవరీకి రూ.1 కోటి 80 లక్షల ధర నిర్ణయించారని, అందులో రూ.1.50 కోట్లు ముఖ్య నేతకు, మిగిలిన రూ.30 లక్షలు 'తోడు--నీడ'గా ఉన్న వ్యక్తులకు వెళు న్నాయని విమర్శించారు. 110 దరఖాస్తులు వచ్చినప్పుడు వైన్స్‌లకు లాటరీ తీసినట్టు ఇక్కడ కూడా లాటరీ ఎందుకు తీయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మిగితా 4వ పేజీలో

## తయారీ రంగం బలోపేతానికి చర్యలు



- విమానయాన తయారీలో గ్లోబల్ ఎగుమతి దేశంగా మారనున్న భారత్
- కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

దేశంలో విమానయాన సంబంధిత తయారీ రంగాన్ని బలోపేతం చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్ మోహన్ నాయుడు తెలిపారు. దీని ద్వారా భారత్ విమాన భాగాలు, ఉత్పత్తుల గ్లోబల్ ఎగుమతిదేశంగా మారుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.నాలుగు రోజుల పాటు నిర్వహిస్తున్న 'వింగ్స్ ఇండియా--2026' విమానయాన సదస్సులో భాగంగా విమానాల స్టాటిక్ డిస్‌ప్లేను ప్రారంభించిన అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి, భారత్ ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న సివిల్ ఏవియేషను మార్కెట్లలో ఒకటిగా ఎదిగిందన్నారు.

**1,500కు పైగా విమానాల ఆర్డర్లు**

దేశంలో గగనతల ప్రయాణ అవసరాలు వేగంగా పెరుగుతున్నాయని, ఈ నేపథ్యంలోనే విమానయాన సంస్థలు ఇప్పటికే 1,500కు పైగా విమానాలకు ఆర్డర్లు ఇచ్చాయని తెలిపారు. దీంతో దేశంలో విమానయాన రంగానికి అనుబంధంగా తయారీ కార్యకలాపాలు మరింత పెరిగే అవకాశం ఉందన్నారు.

**వచ్చే 10--15 ఏళ్లలో 7 శాతం వృద్ధి**

భారతదేశం రాబోయే 10 నుంచి 15 సంవత్సరాల పాటు సగటున ఏటా 7 శాతం వృద్ధిని నమోదు చేస్తుందని చెప్పారు. ఈ వృద్ధి రేటు భారతను తయారీ రంగంలో ఉత్తమ భాగస్వామిగా నిలబెడుతుందని పేర్కొన్నారు.

"భారత్ ఇప్పుడు విమానయాన రంగంలో గ్లోబల్?గా విశ్వసనీయ భాగస్వామిగా గుర్తింపు పొందింది. ఈ రంగం దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక స్థంభంగా మారనుంది" అని ఆయన అన్నారు.

ఇటీవల అదానీ గ్రూప్, బ్రెజిల్‌కు చెందిన ప్రముఖ సంస్థ ఎంబ్రాయర్ కలిసి దేశంలో ప్రాంతీయ రవాణా విమానాల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించడాన్ని మంత్రి గుర్తు చేశారు. ఈ భాగస్వామ్యం రాబోయే రెండేళ్లలో మంచి ఫలితాలు ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్-యూరోపియన్ యూనియన్ వాణిజ్య ఒప్పందంలో కూడా దేశంలోని తయారీ పర్యావరణ వ్యవస్థ ప్రధాన అంశంగా ఉందని రామ్ మోహన్ నాయుడు తెలిపారు. భారత్, బ్రెజిల్ మధ్య ద్వైపాక్షికంగానూ, అంతర్జాతీయంగానూ బలమైన సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు.

వచ్చే నెలలో బ్రెజిల్ అధ్యక్షుడు భారత ప్రధాని నరేంద్ర మోదీని కలవనున్నారని, అప్పట్లో ప్రాజెక్టుల టైమ్?లైన్లు ఖరారు చేసే అవకాశం ఉందని మంత్రి వెల్లడించారు.

## ఐసెట్ షెడ్యూల్ విడుదల

- మే 13, 14 తేదీల్లో కంప్యూటర్ ఆధారిత పరీక్షలు

**బలగం టీవీ, హైదరాబాద్**

రాష్ట్రంలోని ఎంబీఏ, ఎంసీఏ కళాశాలల్లో ప్రవేశాలకు నిర్వహించే టీఎస్ ఐసెట్--2026 (ట్రా క్ష్మీజజు--2026) షెడ్యూల్?ను రాష్ట్ర ఉన్నత విద్యా మండలి విడుదల చేసింది. బుధవారం హైదరాబాద్?లోని ఉన్నత విద్యా మండలిలో నిర్వహించిన సమావేశంలో ఈ షెడ్యూల్?ను అధికారికంగా ప్రకటించారు.

టీఎస్ ఐసెట్--2026 ప్రవేశ పరీక్షల నిర్వహణ బాధ్యతలను నల్గొండలోని లిలిమహాత్మా గాంధీ యూనివర్సిటీ (ఎంజీయూ) కి అప్పగించారు. ఈ పరీక్షకు కన్వీనర్?గా ఎంజీయూ డిపార్ట్?మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్?మెంట్ సీనియర్ ప్రొఫెసర్, యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల రవిని నియమించారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, వివిధ విశ్వవిద్యాలయాల వీసీలు, వివిధ సెట్స్? కన్వీనర్లు పాల్గొన్నారు. మిగితా 4వ పేజీలో

## 11 ఏళ్లలో బలపడిన దేశ ఆర్థిక పునాది

- జీఎస్టీ 2.0తో లక్ష కోట్లు ఆదా
- భారత్--ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంతో ఉపాధి అవకాశాలు
- తయారీ, సేవల రంగాలకు ఊతం
- కార్మిక చట్టాలతో కార్మికులకు మేలు
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**బలగం టీవి, న్యూఢిల్లీ బ్యూరో :**

భారత్-యూరోపియన్ యూనియన్ (ఈయూ) మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్?టీఏ) ఖరారైతే దేశంలోని తయారీ, సేవల రంగాలకు గణనీయమైన ఊతం లభించడంతో పాటు యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. బుధవారం పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల ప్రారంభ సందర్భంగా ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి ఆమె ప్రసంగించారు.

రాష్ట్రపతి ప్రసంగాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసిస్తూ, ఇది సమగ్రంగా, లోతైన అంశాలతో కూడిన దని అన్నారు. సంస్కరణల వేగాన్ని మరింత పెంచుతూ, ఆవిష్కరణలు, సదుపాయ పరిపాలనపై ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ ప్రసంగం స్పష్టం చేసిందని మోదీ పేర్కొన్నారు.

భారత్--ఈయూ మధ్య ఎఫ్‌టీఏ చర్చలు పూర్తయ్యాయని ప్రస్తావించిన రాష్ట్రపతి, "ఈ ఒప్పందం తయారీ, సేవల రంగాలకు ప్రోత్సాహం అందించి యువతకు ఉపాధి అవకాశాలను పెంచుతుంది" అని తెలిపారు. మంగళవారం భారత్, ఈయూ మధ్య ఒప్పందం ముగిసినట్లు అధికారికంగా ప్రకటించారు. చట్టపరమైన పరిశీలన, ఈయూ సభ్య దేశాల పార్లమెంట్ల ఆమోదం అనంతరం ఈ ఏడాదిలోనే ఒప్పందం అమల్లోకి వచ్చే అవకాశముందని కేంద్రం అంచనా వేస్తోంది.

గత 11 ఏళ్లలో దేశ ఆర్థిక పునాది మరింత బలపడిందని రాష్ట్రపతి చెప్పారు. "ప్రపంచవ్యాప్తంగా అనేక సంక్షోభాలు ఉన్నప్పటికీ భారత్? ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా నిలిచింది. ద్రవ్యోల్బణ నియంత్రణలో కూడా మిగితా 4వ పేజీలో

## ప్రజలను పట్టించుకునే ఉద్దేశమే కాంగ్రెస్‌కు లేదు



- ఇచ్చిన హామీలన్నింటినీ తుంగలో తొక్కింది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**బలగం టీవీ, హైదరాబాద్**

ప్రజల సమస్యలను పట్టించుకునే తీరిక, ఉద్దేశ్యం కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. అధికారంలోకి రావడానికి ముందు ఇచ్చిన హామీలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని ఆరోపించారు. అన్ని వర్గాలను మోసం చేస్తున్న కాంగ్రెస్‌కు ప్రజలు మున్సిపల్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తన అనుచరులతో కలిసి బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా కేటీఆర్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

**మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి**

ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రెండు సంవత్సరాల్లో అన్ని రంగాల్లో విఫలమైన కాంగ్రెస్ పాలనకు వ్యతిరేకంగా అందరూ కలిసికట్టుగా పోరాడాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికలతో పాటు రానున్న ప్రతి ఎన్నికల్లోనూ గులాబీ జెండాకు, కారు గుర్తుకు మద్దతు ఇచ్చి కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేయాలని ఆయన కోరారు.గత రెండు సంవత్సరాలుగా రాష్ట్రంలో కాంగ్రెస్, 12 ఏళ్లుగా దేశంలో బీజేపీ అధికారంలో ఉన్నప్పటికీ అభివృద్ధి చేయకుండా టైంపాస్ చేస్తున్నాయని కేటీఆర్ విమర్శించారు. అందుకే తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీల పట్ల తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందన్నారు.రేవంత్ రెడ్డికి పరిపాలన చేతకాక గత ప్రభుత్వంపై అడ్డగోలు విమర్శలు చేస్తున్నారని, అబద్ధాల మీద పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. హామీల అమలును ప్రశ్నిస్తే బెదిరింపులు, కేసులు, అబద్ధాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.

**కేసీఆర్ తెచ్చిన ప్రతి పైసా అభివృద్ధికే**

అప్పుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నదని కేటీఆర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్, కాగ్ సంస్థలు నామమాత్రపు అప్పులే ఉన్నాయని చెబుతున్నా, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం తప్పుడు లెక్కలు చూపుతోందని ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం తెచ్చిన ప్రతి పైసా అప్పును సాగునీటి ప్రాజెక్టులు, తాగునీటి పథకాలు, విద్యాలయాలు, ఆసుపత్రులు వంటి అభివృద్ధి కార్యక్రమాలకే వినియోగించిందని గుర్తు చేశారు.రెండు సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన రెండున్నర లక్షల కోట్ల రూపాయల అప్పుతో ఒక్క అభివృద్ధి మిగితా 4వ పేజీలో

# ఓయూలో విద్యార్థులకు పురుగుల టిఫిన్

- దుందుభి హాస్టల్లో ఉదయం అల్పాహారంలో పురుగులు

**బలగం టీవీ, హైదరాబాద్:**
ఉస్మానియా యూనివర్సిటీలోని హాస్టళ్లలో వసతులు, ఆహార నాణ్యత నానాటికీ దిగజారుతున్నాయి. తాజాగా వర్సిటీలోని దుందుభి హాస్టల్?లో విద్యార్థులకు వడ్డించిన అల్పాహారంలో పురుగులు రావడంతో విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పరిస్థితిలో మార్పు రావడం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# కార్పొరేషన్ల ఎన్నికల వ్యయం 1.5లక్షలు

- మున్సిపాల్టీల్లో రూ.లక్ష : ఎన్నికల సంఘం వెల్లడి

**బలగం టీవీ, హైదరాబాద్:**
రాష్ట్రంలోని 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాల్టీల రెండవ సాధారణ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల వ్యయం తదితర వివరాలను తెలంగాణ ఎన్నికల సంఘం బుధవారం వెల్లడించింది. మున్సిపల్ కార్పొరేషన్లలో పోటీ చేసే అభ్యర్థి గరిష్ఠంగా రూ.1,50,000, మున్సిపాల్టీల్లో పోటీ చేసే అభ్యర్థులు గరిష్టం రూ.లక్ష వరకు వ్యయం చేయాలని పేర్కొంది. కార్పొరేషన్లలో పోటీ చేసే అభ్యర్థి నామినేషన్ ఫీజు ఎస్సీ,ఎస్టీ, బీసీలకు రూ.12,50, జనరల్‌కు రూ2,500, మున్సిపాల్టీల్లో పోటీ చేసే అభ్యర్థి నామినేషన్ పీజు ఎస్సీ,ఎస్టీ, బీసీలకు రూ.2,500, జనరల్‌కు రూ5,000గా నిర్ణయించారు.

### నామినేషన్ సమాచారం ఇలా..

**పోటీ చేసే అభ్యర్థి సంబంధిత మున్సిపాల్టీ, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఓటర్ల జాబితాలో నమోదయి ఉండాలి.**
**ప్రతిపాదకుడు సంబంధిత వార్డు ఓటర్ల జాబితాలో నమోదయి ఉండాలి**
**సంబంధిత స్థానిక సంస్థ నుండి బాకీలు లేవు (నో డ్యూస్) సర్టిఫికెట్ తప్పనిసరి**
**నామినేషన్ పత్రాన్ని అభ్యర్థి లేదా ప్రతిపాదకుడు మాత్రమే సమర్పించాలి**
**ఒక వార్డు కోసం గరిష్ఠంగా నాలుగు నామినేషన్ పత్రాలు మాత్రమే దాఖలు చేయాలి**
**ఒక ఓటరు ఒక అభ్యర్థికి మాత్రమే ప్రతిపాదకుడిగా ఉండవచ్చు**
**ఒక వార్డు పదవికి ఒకటి కంటే ఎక్కువ నామినేషన్లు దాఖలు చేసినా ఒక డిపాజిట్ మొత్తం సరిపోతుంది.**
**వేర్వేరు వార్డుల్లో నామినేషన్లు దాఖలు చేస్తే ప్రతి వార్డుకు వేర్వేరు డిపాజిట్ మొత్తం చెల్లించాలి**
**ఆర్వో కార్యాలయంలోకి అభ్యర్థి లేదా ప్రతిపాదకుడు సహా గరిష్టంగా ముగ్గురికి మాత్రమే అనుమతి ఉంటుంది.**
**ఆర్వో కార్యాలయం నుంచి 100 మీటర్ల పరిధిలో ప్రతి అభ్యర్థికి రెండు వాహనాలకే అనుమతి ఉంటుంది.**
**అన్ని ఆర్వో కార్యాలయాలు, మున్సిపాల్టీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో సహాయ కేంద్రం ఏర్పాటు చేయబడింది.**

# నేను ఇప్పటికీ బీఆర్ఎస్‌లోనే ఉన్నా

- ఎమ్మెల్యే దానం నాగేందర్

**బలగం టీవీ, హైదరాబాద్**
పార్టీ ఫిరాయింపుల అంశంపై స్పీకర్ జారీ చేసిన నోటీసులకు ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పందించారు. ఈ నెల 30న విచారణకు హాజరు కావాలంటూ స్పీకర్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దానం నాగేందర్ స్పీకర్?కు కౌంటర్ దాఖలు చేశారు.

తాను ఇప్పటికీ బీఆర్ఎస్ పార్టీ సభ్యుడిగానే కొనసాగుతున్నానని దానం నాగేందర్ స్పష్టం చేశారు. తనపై పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారంటూ దాఖలైన పిటిషన్?ను కొట్టివేయాలని ఆయన స్పీకర్?ను కోరారు. "నేను బీఆర్?ఎస్ పార్టీకి రాజీనామా చేయలేదు. నన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు కూడా నాకు ఎలాంటి సమాచారం లేదు. 2024 మార్చిలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సమావేశానికి హాజరయ్యాను. అయితే అది పూర్తిగా వ్యక్తిగత హోదాలోనే వెళ్లాను" అని దానం నాగేందర్ తెలిపారు.మీడియా కథనాలను ఆధారంగా చేసుకొని తాను పార్టీ మారినట్లు బీఆర్?ఎస్ భావించడం సరికాదని దానం నాగేందర్ పేర్కొన్నారు. పార్టీ మారినట్లు ఎలాంటి అధికారిక చర్యలు తనవైపు నుంచి జరగలేదని స్పష్టంచేశారు.



# ముదిరాజ్ ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం

**బలగం టీవీ, ఇల్లంతకుంట:**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో మండల ముదిరాజుల ఆత్మీయ ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం భారీగా పాల్గొన్న ముదిరాజులు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు చొక్కాల రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముదిరాజులందరూ ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని దానికి నిదర్శనం ఇల్లంతకుంట మండలం ముదిరాజులేనని ఐక్యతతోనే ఏడు గ్రామాల సర్పంచ్ లు ఎన్నిక కావడం శుభ పరిణామం అని అన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఐక్యతతో ఉండి ఎంపిటీసీ,జడ్పీటీసీ,ఎంపీపీలుగా గెలవాలని అన్నారు. అంతేకాకుండా ముదిరాజ్ కుటుంబాల పిల్లలను చక్కగా చదివించాలని చదువుతూనే ఆర్థికంగా రాజకీయంగా ఎదుగవచ్చని అన్నారు. రాష్ట్రంలోనే అతిపెద్ద జనాభా గల ముదిరాజ్ కులం ఆశించడం కాదు శాసించే స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగా ఎన్నికైన ముదిరాజ్ సర్పంచులు పండుగ సునీత, గౌరవేణి శ్రీవాణి, కుడుముల రేణుక, చింతమడక కళ్యాణ్, చొప్పరి భూమయ్య, గొడుగు విట్టల్, గూడెల్లి స్వప్న, జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు చొప్పరి రామచంద్రం, ప్రధాన కార్యదర్శి సరుగు నరేష్, మండల అధ్యక్షుడు ఎలవేణి రమేష్, గౌరవ అధ్యక్షులు కంకటి ప్రభాకర్, కనుకయ్య, బీసీ మహా సభ అధ్యక్షులు బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి కొమ్ముల నరసింహం, పల్లె రాజశేఖర్, పరశురాములు నాగరాజు, ఎంద్ర చందన్ ముదిరాజ్, వార్డు సభ్యులు, ముదిరాజ్ కుల బాంధవులు పాల్గొన్నారు.

# వైభవంగా మేడారం.. సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు..

**బలగం టీవీ, హైదరాబాద్**
ఆత్మగౌరవానికి ప్రతీకలుగా నిలిచే మేడారం శ్రీ సమ్మక్క-సారలమ్మ మహాజాతర సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా, తెలంగాణ కుంభమేళాగా పేరొందిన మేడారం మహాజాతరను అత్యంత వైభవంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

గిరిజన ఆదివాసీ ఆచార సంప్రదా యాలతో నాలుగు రోజుల పాటు జరిగే ఈ పండుగను వన దేవతల మహోత్సవంగా జరుపుకోవాలని అన్నారు. కోటిన్నరకు పైగా భక్తులు తరలివచ్చే ఈ జాతరకు రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేనివిధంగా ఘనంగా ఏర్పాట్లు చేసిందని తెలిపారు. చరిత్రలో నిలిచిపోయేలా, గతంలో ఎప్పుడూ లేనివిధంగా భారీగా నిధులు కేటాయించి మేడా రం ఆలయాన్ని ప్రజా ప్రభుత్వం పునర్నిర్మించిన విషయాన్ని గుర్తుచేశారు. రూ.250 కోట్లతో ఆలయ ప్రాకారం విస్తరణతో పాటు సమ్మక్క, సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు గద్దెలను విశాలంగా నిర్మించామని అన్నారు.



గిరిజన ఆచార సంప్రదాయాలకు అనుగుణంగా సమ్మక్క--సారలమ్మ గద్దెల ప్రాంగణాన్ని ఆధునీకరించి, నలుదిశలా తోరణాలను నిర్మించడమే కాకుండా, లక్షలాదిగా నిరంతరం మేడారానికి తరలివస్తున్న భక్తులకు ఇబ్బంది లేకుండా రోడ్లు, శాశ్వత మౌలిక వసతుల ఏర్పాటుకు తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చింద న్నారు. గిరిజన సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించేందుకు, ఆదివాసీల ఆచారాల పరిరక్షణను ప్రభుత్వం బాధ్యతగా స్వీకరిం చిందని ముఖ్యమంత్రి అన్నారు. మేడారం తల్లుల స్ఫూర్తితో జరిపిన ప్రజాస్వామ్య పోరాటం ఫలితంగా రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని వనదేవతల దీవెనలను గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర చరిత్రలోనే మొట్టమొదటిసారిగా తల్లుల చెంత ప్రజా ప్రభుత్వం రాష్ట్ర మంత్రిమండలి సమావేశం నిర్వహించిం దన్నారు. జనంకోసం ప్రాణాలైనా ఇవ్వాలనే సందేశం ఇచ్చిన మేడారం సమ్మక్క, సారలమ్మ తల్లుల స్ఫూర్తితో రాష్ట్రాభివృద్ధికి పునరంకిత మవుతామని అన్నారు.

నాలుగు రోజుల పండుగను ఘనంగా నిర్వహించేందుకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వ విభాగాలన్నీ సమన్వయంతో పని చేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అమెరికా నుంచి ఫోన్?లో మాట్లాడి ముఖ్యమంత్రి ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అధికారులు నిర్విరామంగా భక్తులకు అందుబాటులో ఉంటూ మహాజాతర వైభవంగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గిరిజనులు, ఆదివాసీలు, అన్ని రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులు అంతే భక్తి శ్రద్ధలతో వన దేవతలను దర్శనం చేసుకొని మొక్కులు చెల్లించుకోవాలని, జంపన్న వాగులో పుణ్యస్నానాలను ఆచరించాలని అన్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భక్తులు సహకరించాలని కోరారు.

# ఘనంగా మహాజాతర ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

ములుగు జిల్లాలోని ఏటూర్‌నాగారం మండలం కొండాయి నుంచి ప్రధాన వడ్డె పోదెం బాబురావు, ఇతర పూజారులు పడిగె రూపంలోని గోవిందరాజును తీసుకొచ్చి గద్దెపై ప్రతిష్ఠించారు.

### నేడు సమ్మక్క రాక

సారలమ్మ గద్దెలపై కొలువుతీరడంతో మేడారం జాతర ప్రారంభం కాగా, గురువారం సాయంత్రం చిలుకలగుట్ట నుంచి సమ్మక్కను ప్రధాన పూజారి కొక్కెర కిష్టయ్య తీసుకు రానున్నారు. ఇందుకు అధికార యంత్రాంగం, సమ్మక్క పూ జారులు అన్ని ఏర్పాట్లు చేశారు. బుధవారం రోప్ పార్టీ చిలు కలగుట్ట నుంచి సమ్మక్కను తీసుకొచ్చే ప్రక్రియకు సంబం ధించి రిహార్సల్స్ నిర్వహించారు. కన్నెపల్లి నుంచి సారలమ్మ ను తీసుకొచ్చే క్రమంలో ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ నేతృ త్వంలో భారీబందోబస్తు ఏర్పాటు చేశారు. ములుగు డిఎస్పీ రవీందర్ ఆధ్వర్యంలో రోప్ పార్టీతో వడ్డెల ను సురక్షితంగా జంపన్నవాగు మీదుగా గద్దెల వరకు తీసుకొచ్చారు.

# మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పక్కాగా అమలు చేయాలి..

- నిజాయితీగా, నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలి.
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- జోనల్ ఆఫీసర్స్, ఎఫ్ఎస్టీ, ఎస్ ఎస్టీ టీంలకు జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి శిక్షణ కార్యక్రమం.



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**
మున్సిపల్ ఎన్నికలలో అధికారులు విధులను నిజాయితీగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ఎన్నికల విధులపై జోనల్ ఆఫీసర్స్, ఎఫ్ ఎస్టీ, ఎస్ ఎస్టీ టీంలకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి బుధవారం శిక్షణ ఇచ్చారు.

ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలు రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఒక్కరికీ సమానమైన హక్కు కల్పిస్తూ పారదర్శకంగా నిర్వహిం చాలని ఆదేశించారు. ఎలాంటి రాజకీయ పార్టీల కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది పాల్గొనకూడదని స్పష్టం చేశారు. పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఉల్లంఘనలను, నగదు, మద్యం పంపిణీని గుర్తించడం, రిపోర్ట్ చేయడం ఆధారాలు సేకరించడం, వీడియో రికార్డు చేయడం చాలా కీలకమని, ఎన్నికల సమయంలో అక్రమ డబ్బు, నగదు సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ఏ మాత్రం నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని సూచించారు. వీటికి సంబంధించిన అన్ని వివరాలతో సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని ఆదేశించారు.

ఎన్నికలకు సంబంధించి అక్రమ నగదు, మద్యం పంపిణీ అరికట్టడమే లక్ష్యమని, సాధారణ ప్రజలకు అసౌకర్యం కలగకుండా వీలైనంత వరకు జాగ్రత్తలు వహించాలని సూచించారు. నగదు సీజ్ చేసే సమయంలో రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని, నగదు సీజ్ చేసే సమయంలో ఎక్కడ అప్పీల్ చేయాలనే అంశం స్పష్టంగా తెలియజేస్తూ రశీదు అందించాలని పేర్కొన్నారు. నగదు సీజ్ చేసిన సమాచారం ఐటీ అధికారులకు ఇవ్వాలని సూచించారు. సభలు, ర్యాలీలను క్షుణ్ణంగా పరిశీలించాలని, వినియోగించిన వాహనాలు, కుర్చీలు, భోజనం తదితర ప్రతి అంశాన్ని పరిశీలించి వివరాలు నమోదు, రికార్డ్ చేయాలని సూచించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై అప్రమత్తంగా ఉంటూ ఆధారాలు సేకరించాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన తరువాత రూ. 50 వేల కంటే ఎక్కువ డబ్బు తరలిస్తే పట్టుకొని, వీడియో తీసి పంచనామా చేయాలని, అనంతరం పట్టుకున్న డబ్బుకు సంబంధించి రసీదు అందజేయాలని సూచించారు. ప్రచార వాహనాలకు మున్సిపల్ కమిషనర్లు, లౌడ్ స్పీకర్లకు పోలీస్ ల నుంచి అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. ర్యాలీలు, సభలు, సమావేశాలకు సమీప ఎస్ హెచ్ ఓ ల నుంచి ఎన్ఓసీ తీసుకున్న తర్వాత మున్సిపల్ కమిషనర్ అనుమతి ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి వార్డు సభ్యుడు రూ. లక్ష వరకు ఎన్నికల వ్యయం చేయవచ్చని వెల్లడించారు. జోనల్ ఆఫీసర్స్ తమ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో మూడు సార్లు తనిఖీ చేయాలని సూచించారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్ వినియోగంలో ఉన్నాయా చూడాలని ఆదేశించారు. దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల రోజున అధికారులు, సిబ్బందికి అన్ని వసతులు కల్పించాలని తెలిపారు. ఎన్నికలకు 48 గంటల ముందు ప్రచారం నిలిపివేయాలని తెలిపారు. స్థానికేతరులు ఇక్కడ ఉండకుండా చూడాలని సూచించారు. పోలింగ్ రోజున డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి ఆయా పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల అధికారులు, సిబ్బంది జోనల్ ఆఫీసర్స్ తో పాటు వారికి కేటాయించిన వాహనాల్లోనే వెళ్లాలని స్పష్టం చేశారు. ప్రతి రోజు అన్ని టీంలు నివేదికలను జిల్లా అధికారులు, పోలీస్ అధికారులకు పంపాలని సూచించారు.

అనంతరం జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు విధులు నిర్వహించాలని సూచించారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పక్కాగా అమలు చేయాలని పేర్కొన్నారు. ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, నోడల్ అధికారులు గీత, శ్రీనివాసాచారి, నవీన్, ట్రైనర్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛగా.. ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు.

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- వేములవాడ నామినేషన్ కేంద్రంలో పరిశీలన



**బలగం టీవీ, వేములవాడ:**

స్వేచ్ఛగా.. ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేశామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిన నేపథ్యంలో వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం సందర్శించారు.

ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రాల్లో ఓటర్ జాబితా, రిజర్వేషన్ జాబితా, నో డ్యూ సర్టిఫికెట్, ఇతర ఏర్పాట్లను పరిశీలించి, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.నామినేషన్ కేంద్రాల్లో తగిన సంఖ్యలో సిబ్బంది అందుబాటులో ఉండాలని, క్యూలైన్ నిర్వహణ, తదితర అంశాలపై దృష్టి సారించాలని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖతో సమన్వయం చేసుకోవాలని, సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. ప్రతి నామినేషన్ కేంద్రంలో గడియారం ఉండాలని పేర్కొన్నారు.అభ్యర్థులు, ప్రజలకు త్రాగునీరు, తదితర సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలు, నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరగకుండా పర్యవేక్షణ జరపాలని అధికారులకు ఆదేశించారు. నామినేషన్ దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఈ నెల 28వ తేదీ నుంచి 30 వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుంచి 05.00 గంటల వరకు నామినేషన్లు స్వీకరించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. నామినేషన్ కేంద్రంలోకి అభ్యర్థి తో పాటు ఇద్దరికి మాత్రమే అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. నామినేషన్ కేంద్రం వద్ద 100 మీటర్ల వరకు రెండు వాహనాలకు అనుమతి ఉంటుందని తెలిపారు. వేములవాడలో 28 వార్డులకు సంబంధించి.. 10 మంది ఆర్ఓలు, 10 మంది ఏఆర్ఓలను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా నియమించామని తెలిపారు. ఎస్ఎస్టీ, ఎఫ్ఎస్టీ టీం లను నియమించామని విచారించారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇచ్చామని వెల్లడించారు. పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నూతన బ్యాంకు ఖాతా, అఫిడవిట్, బలపరిచే వారి వివరాలు, మిగతా పత్రాలు సమర్పించాలని సూచించారు. ప్రతి మున్సిపల్ కేంద్రంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని తెలిపారు. వారి వద్ద పూర్తి సమాచారం అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. జిల్లా యంత్రాగం, మున్సిపల్, పోలీసుల ఆద్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, తహసీల్దార్ జయంత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి..

- అదనపు కలెక్టర్ గడ్డం నగేష్



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

వచ్చే నెల ఫిబ్రవరి 25 తేదీ నుంచి మార్చి 16 వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఛాంబర్ లో అదనపు ఎస్పీ డి.చంద్రయ్య తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ప్రశ్నపత్రాలను పరీక్షా కేంద్రాలకు తరలించే సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఇతరులు ఎవరూ కూడా పరీక్షా కేంద్రాల్లో ఉండరాదని, గుర్తింపు పొందిన వారిని తప్ప ఎవరినీ అనుమతించరాదని ఆదేశించారు.వేసవి దృష్ట్యా వైద్య శాఖ అధికారులు పరీక్షా కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట మహిళా పోలీస్ సిబ్బందికి డ్యూటీ కేటాయించాలని సూచించారు. కేంద్రాల్లో పరీక్ష రాసే వారికి అన్ని వసతులు కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శరత్ కుమార్, వైద్య ఆరోగ్య, ఎలక్ట్రిసిటీ, రెవెన్యూ, పోస్టల్, ఇంటర్మీడియట్ విద్య, ఆర్టీసీ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 18 మంది అభ్యర్థులతో బీఆర్ఎస్ తొలి జాబితా విడుదల.

- బీఆర్ఎస్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి తుల ఉమ

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల వేడి మొదలైంది. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. సిరిసిల్ల మున్సిపాలిటీలో పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించి బీఆర్ఎస్ (దీక్షూ) పార్టీ తన తొలి జాబితాను అధికారికంగా ప్రకటించింది. మొత్తం 18 మంది అభ్యర్థులతో కూడిన ఈ జాబితాను మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి తుల ఉమ విడుదల చేశారు.

**Names Of Aspirants To Be Announced**

| | | | |
|---|---|---|---|
| 1 | 3 Ward | Jindam Kalla Chakrapani | 9490193567 |
| 2 | 5 Ward | Darnam Aruna Laxminarayana | 9885225095 |
| 3 | 8 Ward | Lingam Pally Bhagyalaxmi Satyanarayana | 9396927019 |
| 4 | 13WARD | Burra Narayana/Raju | 9440128824 |
| 5 | 16 Ward | Gudla Srinivas | 9396927036 |
| 6 | 17 Ward | Gundlapelly Niraja Purnachandar | 9949033544 |
| 7 | 21 Ward | Elluka Venkatesham | 9912231789 |
| 8 | 9 Ward | Donthuneni Kalyani Ashok Rao | 9866979998 |
| 9 | 24 Ward | Burra Mallikarjun | 9908755396 |
| 10 | 27 Ward | Kasarla Padma | 6281010130 |
| 11 | 28 Ward | Adicherla Rupa Sai krishna | 9666343463 |
| 12 | 29 Ward | Gentlyala Shyamala Srinivas | 9440020504 |
| 13 | 30 Ward | Manche Renuka Srinivas | 9440073150 |
| 14 | 35 Ward | Bathula Ramesh | 7013852535 |
| 15 | 36 Ward | Kalluri Renuka Raju | 9949057128 |
| 16 | 39 Ward | Aakula Swapna Krishna | 9866827477 |
| 17 | 12 Ward | Moogili Nagaraju | 6301634260 |
| 18 | 32 Ward | Syed Akram | 9848829360 |

# సీఎం కప్ టౌర్నమెంట్ మండల కమిటీ సమావేశం.

- మండల్ లెవల్ సీఎం కప్ టౌర్నమెంట్ ప్రారంభం
- మండల కమిటీ సభ్యులు (చైర్మన్) మండల అభివృద్ధి అధికారి జయశీల



**బలగం టీవీ, బోయినిపల్లి:**

తేదీ 27.01.2026 రోజున మధ్యాహ్నం 3.00 గంటలకు సీఎం కప్ టౌర్నమెంట్ మండల కమిటీ రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి ఎంపీడీవో కార్యాలయంలో మండల కమిటీ సభ్యులు (చేర్మన్) మండల అభివృద్ధి అధికారి జయశీల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జయశీల మాట్లాడుతూ: తేదీ 28.01.2026 రోజున ఉదయము 09.00.గంటలకు మండల్ లెవల్ సీఎం కప్ టౌర్నమెంట్ జెడ్.పి.హెచ్.ఎస్ బోయినిపల్లి నందు ప్రారంభించారు. తేది:28.01.2026 రోజున కబడ్డీ ఓపెన్ కేటగిరి వారికి వాలీబాల్ అండర్-18 మరియు తేది 29.01.2026 రోజున కోకో అండర్-18 లకు మరియు అత్లటిక్స్ -14 సంవత్సరాల నుండి 21 సంవత్సరాల వరకు కేటగిరీల వారిగా ఆటల పోటీలు నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రావణ్ కుమార్ (కన్వీనర్), మండల తహశీల్దార్ నారాయణ రెడ్డి (మెంబర్), మండల రక్షకబట అధికారి ఎస్సై రమాకాంత్ (మెంబర్), స్కూల్ పి.ఈ.టిలు (మెంబర్) మరియు మండల సీనియర్ క్రీడాకారులు సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులుగా డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి నియామకం..



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పీఆర్ అతిథి గృహంలో అందుబాటులో ఉంటారు. తెలంగాణ రెరా సెక్రటరీ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులుగా నియామకమయ్యారు. ఈ సందర్భంగా బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మర్యాద పూర్వకంగా కలిసారు. జిల్లా కేంద్రంలోని పంచాయతీ రాజ్ అతిథి గృహంలో అందుబాటులో ఉంటారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఏమైనా ఫిర్యాదులు చేయాలనుకునే వారు వారిని సంప్రదించాలని డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు.

# దొంగతనం కేసులో నిందుతునికి మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు జరిమానా..

- సిరిసిల్ల పట్టణ సిఐ కృష్ణ



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

దొంగతనం కేసులో నిందుతునికి మూడు సంవత్సరాల జైలు శిక్షతోపాటు 3000/-రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ మంగళవారం తీర్పు వెల్లడించినట్లు సిరిసిల్ల పట్టణ సిఐ కృష్ణ తెలిపారు. ఈమేరకు సిరిసిల్ల పట్టణం చంద్రంపేట గ్రామానికి చెందిన గోపి అనే వ్యక్తి ఫోటో గ్రాఫర్ గా పని చేస్తున్నాడు. శివనగర్ కి చెందిన కొండ రంజిత్ అనే వ్యక్తి తన కొడుకు పుట్టినరోజు ఫోటోలు తీసుకుంటానని గోపి వద్ద ఉన్న కెనాన్ కెమెరా కిరాయి కి తీసుకోగా తిరిగి ఇచ్చాడు. తేదీ 15.10.2020 రోజున సాయంత్రం సమయంలో కొండా రంజిత్ గోపి వద్దకు వచ్చి తనకు డబ్బులు చాలా అవసరం ఉంది అని అడుగగా గోపి నా వద్ద ప్రస్తుతం డబ్బులు లేవు అని చెప్పగా రంజిత్ వెళ్ళలేదు నేను పని ఉండి ఇంట్లోకి వెళ్లి తిరిగి 15 నిమిషాల తర్వాత తిరిగి వచ్చి చూడగా ముందు రూములో ఉన్న గోపి కెనాన్ కెమెరా కనిపించలేదు నా కెమెరా విలువ దాదాపు 38 వేల రూపాయల వరకు ఉంటుందని, గోపి సిరిసిల్ల పట్టణంలో పిర్యాదు చేయగా అప్పటి ఎస్సై సుధాకర్ కేసు నమోదు చేసిన దొంగతనం చేసిన కొండ రంజిత్ ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది.

అనంతరం ఎస్.ఐ సుధాకర్ కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేసినారు, తర్వాత సిఎంఎస్.ఎస్ఐ.శ్రావణ్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ వేముల నరేష్ ఆరు మంది సాక్షలను కోర్టులో ప్రవేశపెట్టినారు. ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ చేలమల సందీప్ వాదించగా కేసు పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి ప్రవీణ్ నిందుతుడు అయిన కొండ రంజిత్ కు మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు మూడు వేల రూపాయల(3000) జరిమానా విధించడం జరిగిందని సిరిసిల్ల పట్టణ సీ.ఐ. కృష్ణ తెలిపారు.



# ప్రభుత్వ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం.

- ప్రిన్సిపాల్ అరువ రఘునాథ్

**బలగం టీవీ, బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ ఆరవ తరగతి మరియు పదవ తరగతి ప్రవేశ పరీక్ష ఈ నెల 28 నుంచి ఫిబ్రవరి 28 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ రఘునాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రఘునాథ్ మాట్లాడుతూ.. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 19న 6వ తరగతి వారికి ఉదయం 10:00 నుంచి 12 గంటల వరకు,7 నుంచి 10వ తరగతి విద్యార్థులకు అదే రోజున మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు ఉంటుందని పేర్కొన్నారు.ఆరవ తరగతి ప్రవేశానికి ప్రస్తుతం ఐదవ తరగతి చదువుతూ ఉండాలని.7 నుంచి 10 తరగతి వరకు ఖాళీగా ఉన్న వాటిని కూడా భర్తీ చేస్తామన్నారు.

**మా ప్రత్యేకతలు..**

ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్ బోర్డుల సహాయంతో విద్యాబోధన. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందం ఉఅధ్యాపక బృందం. కంప్యూటర్ ల్యాబ్. సైన్స్ ల్యాబ్ సోషల్ ల్యాబ్, మాథ్స్ ల్యాబ్ అటల్ ల్యాబ్, గ్రంధాలయ. విశాలమైన క్రీడా స్థలం.ఉచిత నోట్ బుక్స్ మరియు టెక్స్ట్ బుక్స్, యూనిఫామ్. పూర్తి ఆంగ్ల మధ్యమంలో ఉత్తమ భోదన-రాష్ట్రస్థాయి ఫలితాలు. ఆటపాటలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులను తీర్చిదిద్దుట.వృత్తివిద్య కోర్సులు బ్యూటీ అండ్ వెల్నెస్ మరియు ఐ.టి ఉ ఐ.టీ.ఇ.ఎస్.ఆర్టీసీ బస్సు సౌకర్యం కలదు.అడ్మిషన్ల కొరకై ఓపెన్ కేటగిరి విద్యార్థులకు 200 రూపాయలు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, పి.హెచ్.సి మరియు ఈ.డబ్ల్యూ.ఎస్ విద్యార్థులకు 125 రూపాయలను చెల్లించి తెలంగాణ సిజిజి.జిఓవి.ఇన్ అనే వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు.

# విశాఖపట్నం టీ20లో న్యూజిలాండ్ గెలుపు

● 50 పరుగుల తేడాతో

**భారత్ ఓటమి**

**బలగం టీవీ,విశాఖపట్నం**

న్యూజిలాండ్‌తో జరుగుతున్న ఐదు టీ20ల సిరీస్‌లో టీమిండియా జోరుకు బ్రేక్ పడింది. విధ్వంసకర బ్యాటింగ్, కట్టుదిట్టమైన బౌలింగ్‌తో వరుస విజయాలు సాధించిన భారత జట్టుకు నాలుగో టీ20లో న్యూజిలాండ్ కళ్లెం వేసింది. బుధవారం విశాఖపట్నం వేదికగా జరిగిన మ్యాచ్?లో టీమిండియా 50 పరుగుల తేడాతో ఘోర పరాజయాన్ని చవిచూసింది.





**బ్యాటింగ్‌లో సమష్టిగా విఫలం**

216 పరుగుల భారీ లక్ష్యఛేదనకు దిగిన టీమిండియా 18.4 ఓవర్లలో 165 పరుగులకే ఆలౌటైంది. శివమ్ దూబే (23 బంతుల్లో 3 ఫోర్లు, 7 సిక్స్?లతో 65) ఒక్కడే హాఫ్ సెంచరీతో పోరాడగా, రింకూ సింగ్ (30 బంతుల్లో 39) కొంతవరకు సహకరించాడు. అభిషేక్ శర్మ (0), సూర్యకుమార్ యాదవ్ (8), హార్దిక్ పాండ్యా (2) తీవ్రంగా నిరాశపరిచారు.

**న్యూజిలాండ్ బౌలర్ల ప్రభావం**

న్యూజిలాండ్ బౌలర్లలో మిచెల్ సాంట్నర్ (3/26) కీలకంగా మూడు వికెట్లు తీయగా, జాకోబ్ డఫీ (2/33), ఇష్ సోధి (2/46) రెండేసి వికెట్లు పడగొట్టారు. మ్యాట్ హెన్రీ, జాక్ ఫోక్స్ తలో వికెట్ సాధించారు.

అంతకుముందు బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 215 పరుగులు చేసింది. టిమ్ సీఫెర్ట్ (36 బంతుల్లో 62) హాఫ్ సెంచరీతో రాణించగా, డెవాన్ కాన్వే (44), డారిల్ మిచెల్ (39 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడారు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ (2/33), కుల్దీప్ యాదవ్ (2/39) రెండేసి వికెట్లు తీయగా, జస్‌ప్రీత్ బుమ్రా, రవి బిష్ణోయ్ తలో వికెట్ సాధించారు.ఈ గెలుపుతో ఐదు టీ20ల సిరీస్‌లో న్యూజిలాండ్ 1-3తో నిలిచింది. ఆఖరి టీ20 మ్యాచ్ శనివారం తిరువనంతపురం వేదికగా జరగనుంది.

# 11 ఏళ్లలో బలపడిన దేశ ఆర్థిక పునాది

(మొదటి పేజీ తరువాయి)

మెరుగైన ఫలితాలు సాధించింది" అని తెలిపారు.ప్రభుత్వ విధానాల వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రత్యక్ష లాభం చేకూరుతోందని ఆమె పేర్కొన్నారు. పౌరుల ఆదాయం పెరిగిందని, పొదుపు సామర్థ్యం, కొనుగోలు శక్తి మెరుగుపడిందని వెల్లడించారు.

సంస్కరణల బాటలో ప్రభుత్వం వేగంగా ముందుకెళ్తోందని రాష్ట్రపతి తెలిపారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నిబంధనలను నవీకరిస్తున్నామని చెప్పారు. తదుపరి తరం జీఎస్టీ సంస్కరణల వల్ల పౌరులకు రూ.లక్ష కోట్ల మేర ఆదా లభించిందని వెల్లడించారు. రూ.12 లక్షల వరకు ఆదాయాన్ని పన్ను మినహాయింపులోకి తీసుకురావడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. ఈ సంస్కరణలు పేదలు, మధ్యతరగతి ప్రజలకు అపూర్వ ప్రయోజనాలు అందించడంతో పాటు దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపునిచ్చాయని తెలిపారు.

కార్మికుల హితసాధన కోసం కొత్త కార్మిక చట్టాలు అమలు చేశామని రాష్ట్రపతి తెలిపారు. గతంలో అనేక కార్మిక చట్టాలతో కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొనేవారని, వాటిని నాలుగు కోడ్?లుగా సమీకరించడం ద్వారా న్యాయమైన వేతనాలు, అలవెన్సులు, సంక్షేమ ప్రయోజనాలు సులభంగా అందుతున్నాయని అన్నారు. ఈ మార్పుల వల్ల ముఖ్యంగా యువత, మహిళలు ఎక్కువగా లాభపడతారని తెలిపారు. గత 11 ఏళ్లలో ఈశాన్య ప్రాంతంలో 7,200 కిలోమీటర్ల జాతీయ రహదారులు నిర్మించామని రాష్ట్రపతి చెప్పారు. దూర, గిరిజన, సరిహద్దు ప్రాంతాలకు అనుసంధానం పెరిగిందని తెలిపారు. ప్రధాన్ మంత్రి గ్రామ సడక్ యోజన కింద సుమారు 50 వేల కిలోమీటర్ల గ్రామీణ రహదారులు నిర్మించడం ద్వారా మార్కెట్లు, ఆసుపత్రులు, పాఠశాలలకు చేరువ మెరుగుపడిందని పేర్కొన్నారు.

# రైతులకు క్రాప్ హాలిడే.. బీరు కంపెనీలకు నీటి సరఫరా

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా మద్యం సరఫరా చేసే కంపెనీలకు రూ.4,500 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. కొన్ని బకాయిలు 16 నెలలకు పైబడి ఉన్నాయన్నారు. బీఆర్?ఎస్ ప్రభుత్వం హయాంలో 15 రోజుల్లోనే చెల్లింపులు జరిగేవని గుర్తు చేశారు. బకాయిల కారణంగా బీరు సరఫరా నిలిచిపోయి, రాష్ట్రవ్యాప్తంగా పలు వైన్ షాపుల్లో సరుకు లేకపోవడం, మల్టీ నేషనల్ కంపెనీలు కూడా సరఫరా నిలిపివేస్తామని హెచ్చరించడం ఆందోళనకరమన్నారు.

**రైతులకు అన్యాయం**

సింగూరు డ్యాం రిపేర్ల పేరుతో రైతులకు క్రాప్ హాలిడే ప్రకటించడం దుర్మార్గమని హరీశ్? రావు అన్నారు. సంగారెడ్డి జిల్లా సింగూరు ప్రాజెక్టు కింద 40 వేల ఎకరాలకు, మెదక్ జిల్లా ఘనపూర్ ఆయకట్టు కింద 30 వేల ఎకరాలకు క్రాప్ హాలిడే ప్రకటించారన్నారు. కానీ సంగారెడ్డి జిల్లాలో ఉన్న బీరు కంపెనీలకు మాత్రం నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నారని విమర్శించారు. అబ్కారీ శాఖ స్పెషల్ సీఎస్ స్వయంగా సంగారెడ్డి జిల్లాకు వెళ్లి, రైతులకు నీరు ఆపి బీరు కంపెనీలకు నీటి కొరత రాకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారని ఆరోపించారు. ఈ ప్రభుత్వం రైతులను కాదని, బీరు కంపెనీలను కాపాడుతోందని హరీశ్? రావు మండిపడ్డారు. హాలోగ్రామ్ టెండర్ల నుంచి మైక్రో బ్రూవరీల వరకు అన్నింటిలోనూ అవినీతి రాజ్యమేలుతోందని ఆరోపించారు. "మీకు రైతులే ముఖ్యమా..? బీరు కంపెనీలే ముఖ్యమా..?" అంటూ ప్రభుత్వాన్ని ఆయన తీవ్రంగా నిలదీశారు.

# ఐసెట్ షెడ్యూల్ విడుదల

(మొదటి పేజీ తరువాయి)

**రిజిస్ట్రేషన్ ఫీజు వివరాలు**

ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులు : రూ. 550

ఇతర విభాగాల అభ్యర్థులు : రూ. 750

(ఫీజును ఆన్?లైన్ ద్వారా చెల్లించాలి)

**పరీక్ష తేదీలు**

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మే 13, 14 తేదీల్లో కంప్యూటర్ ఆధారిత విధానంలో టీఎస్ ఐసెట్--2026 పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

**సకాలంలో దరఖాస్తు చేసుకోవాలి**

టీఎస్ ఐసెట్ నోటిఫికేషన్ విడుదలైన వెంటనే అర్హులైన అభ్యర్థులంతా సకాలంలో దరఖాస్తులు సమర్పించాలని కన్వీనర్ ప్రొఫెసర్ అల్వాల రవి సూచించారు. డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కూడా ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని ఆయన స్పష్టం చేశారు.

## కంటోన్మెంట్ బోర్డును కార్పొరేషన్‌లో విలీనం చేయాలి : కేటీఆర్

**బలగం టీవీ, హైదరాబాద్**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు విలీన అంశాన్ని రాజకీయ డ్రామాగా మార్చి ప్రజలను గందరగోళంలోకి నెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. బుధవారం తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కంటోన్మెంట్ విలీనంపై దీక్షలు చేపట్టిన వారు ఎందుకు విరమించారో ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై పార్టీలకతీతంగా అందరినీ కలుపుకుని ఐక్యంగా పోరాడాలని సూచించారు. దీక్ష పేరుతో స్పష్టమైన రోడ్‌మ్యాప్ లేకుండా, ప్రజలను గందరగోళపరిచేలా వ్యవహరించడం తగదని విమర్శించారు. విలీనంపై బీజేపీతో సహా వివిధ వేదికలపై విభిన్న వ్యాఖ్యలు రావడంతో ప్రజల్లో సందిగ్ధత పెరుగుతున్నదనీ, ఈ నేపథ్యంలో కంటోన్మెంట్ ప్రజల అభిప్రాయాన్ని స్పష్టంగా తెలుసుకునేందుకు బీఆర్ఎస్ ముందుకొస్తున్నదని తెలిపారు. కంటోన్మెంట్ విలీనానికి మద్దతుగా లక్ష సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభిస్తున్నామని తెలిపారు.




# సుహాస్ మరోసారి వినోదానికి సిద్ధం

**'హే భగవాన్'తో టీజర్ విడుదల**

**బలగం టీవీ, హైదరాబాద్**

'కలర్ ఫోటో', 'రైటర్ పద్మభూషణ్' వంటి చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సుహాస్, ఇప్పుడు 'హే భగవాన్' సినిమాతో మరోసారి ప్రేక్షకులను నవ్వించేందుకు సిద్ధమయ్యారు. గోపి అచ్చర దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం పూర్తి స్థాయి ఎంటర్?టైనర్?గా రూపొందుతోంది. 'రైటర్ పద్మభూషణ్' ఫేమ్ షణ్ముఖ ప్రశాంత్ కథ అందించగా, వివేక్ సాగర్ సంగీతాన్ని సమకూర్చారు. తండ్రీకొడుకుల అనుబంధాన్ని వినోదాత్మకంగా చూపించే ప్రయత్నం ఈ సినిమాలో కనిపించనుంది. ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయ్యింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్రిశూల్ విజనరీ స్టూడియోస్ బ్యానర్‌పై బి. నరేంద్ర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వెన్నెల కిషోర్, సుదర్శన్, అన్నపూర్ణమ్మ కీలక పాత్రల్లో నటించగా, సీనియర్ నటుడు నరేష్ వి.కె--సుహాస్ మధ్య సాగే సన్నివేశాలు ప్రధాన హైలైట్?గా నిలవనున్నాయి. 'అంబాజీపేట మ్యారేజీ బ్యాండు' తర్వాత సుహాస్, శివాని నాగరం మరోసారి జంటగా కనిపించనున్నారు. ఒక రహస్యమైన 'ఫ్యామిలీ బిజినెస్' చుట్టూ తిరిగే ఈ కథలో, ఆ వ్యాపారం ఎవరికీ చెప్పకూడదనే నిబంధనతో సాగే తండ్రీకొడుకుల ప్రయాణం హిలేరియస్‌గా ఉండబోతుందని తాజాగా విడుదలైన టీజర్ సూచిస్తోంది. ఆద్యంతం వినోదంతో పాటు భావోద్వేగాలను కలబోసిన ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 20, 2026న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

# అజిత్ పవార్ దుర్మరణం

(మొదటి పేజీ తరువాయి)

శాఖ డైరెక్టర్ జనరల్ (డీజీసీఏ) ధృవీకరించింది. విమానంలో ఇద్దరు వ్యక్తులు (ఒక పీఎస్ఓ, ఒక అటెండెంట్), ఇద్దరు విమాన సిబ్బంది (పైలట్, ఫస్ట్ ఆఫీసర్) ఉన్నారని తెలిపింది. విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) బృందం విచారణ జరుపుతోంది. కాగా విమాన ప్రమాదంలో మరణించిన అజిత్ పవార్ భౌతికకాయానికి గురువారం ఉదయం 11 గంటలకు బారామతిలోని విద్యా ప్రతిష్టాన్ మైదానంలో అధికార లాంఛనాలతో అంత్యక్రి యలు జరుగుతాయి. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా హాజరవుతారని తెలుస్తోంది. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రముఖ నేతలు కూడా వస్తారని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ తెలిపింది. అజిత్ పవార్ మృతికి సంతాప సూచకంగా మహారాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 30వ తేదీ వరకూ మూడు రోజుల సంతాప దినాలు ప్రకటించింది. ఈ సమయంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ పతాకాన్ని అవనతం చేస్తారు. అధికారిక కార్యక్రమాలను నిర్వహించరు.

**సహకార ఉద్యమం నుంచి ఉప ముఖ్యమంత్రి స్థాయి వరకు**

మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నేత అజిత్ పవార్ 1959 జూలై 22న అహ్మదాబాద్ జిల్లా డియోలాలీ ప్రవరాలో జన్మించారు. ఆయన మాజీ ముఖ్యమంత్రి శరద్ పవార్?సోదరుడి కుమారుడు. డియోలాలీ ప్రవరాలోనే ప్రాథమిక, పాఠశాల విద్యను పూర్తి చేశారు. తండ్రి మరణంతో కుటుంబ బాధ్యతలు భుజాన వేసుకున్న అజిత్ పవార్ కళాశాల విద్యను మధ్యలోనే విరమించుకున్నారు.

1982లో సహకార రంగం ద్వారా అజిత్ పవార్ రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. చక్కెర ఫ్యాక్టరీ సహకార బోర్డు ఎన్నికల్లో తొలిసారి గెలుపొందారు. అనంతరం పుణె జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఛైర్మన్‌గా ఎన్నికై, ఆ పదవిలో సుదీర్ఘకాలం కొనసాగారు.

మొదటిసారి బారామతి నుంచి లోక్‌సభ ఎంపీగా ఎన్నికైన అజిత్ పవార్ 1991లో తన చిన్నాన్న శరద్ పవార్ కోసం ఎంపీ పదవికి రాజీనామా చేశారు. ఆ తర్వాత జరిగిన ఉప ఎన్నికలో శరద్? పవార్ బారామతి ఎంపీగా గెలిచి, పీవీ నర్సింహారావు కేబినెట్?లో రక్షణ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు.అజిత్ పవార్ బారామతి నియోజకవర్గం నుంచి ఒకసారి ఎంపీగా, ఏడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆరుసార్లు మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా సేవలందించి, అత్యధిక కాలం ఆ పదవిలో కొనసాగిన నాయకుడిగా గుర్తింపు పొందారు. 2022--23 మధ్య కాలంలో మహారాష్ట్ర శాసనసభలో ప్రతిపక్ష నేతగా కూడా బాధ్యతలు నిర్వహించారు.2019 నవంబర్ 23న అజిత్ పవార్ కీలక రాజకీయ మలుపు తిప్పారు. శరద్ పవార్ సారథ్యంలో ఉన్న నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నుంచి విడిపోయి, కొంతమంది ఎమ్మెల్యేలతో కలిసి బీజేపీ-శివసేన సంకీర్ణ ప్రభుత్వంలో చేరారు. దేవేంద్ర ఫడణవీస్ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు.

## ప్రజలను పట్టించుకునే ఉద్దేశమే కాంగ్రెస్‌కు లేదు

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమం కూడా చేపట్టలేదని విమర్శించారు. ఆ అప్పును ఎక్కడ ఖర్చు పెట్టారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.

**ఆరూరి రమేష్‌కు హృదయపూర్వక స్వాగతం**

బీఆర్ఎస్‌లో చేరిన ఆరూరి రమేష్‌కు కేటీఆర్ హృదయపూర్వక స్వాగతం పలికారు. గతంలో వర్ధన్నపేట నియోజకవర్గాన్ని ఆయన అద్భుతంగా అభివృద్ధి చేశారని, స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ పాలనను చూసిన తర్వాత వర్ధన్నపేటలో మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని కేటీఆర్ స్పష్టం చేశారు. అందరూ సమిష్టిగా ముందుకు సాగి రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అద్భుతమైన విజయం సాధించాలని ఆయన పిలుపునిచ్చారు.